

కాంగ్రెస్ హయాంలో.. బావి నుంచి మంచి నీరు తోడుకుని, ఊరికి దూరంగా అర కిలో మీటరు నుంచి గుట్టల మధ్య నుంచి తాగునీటిని తీసుకొస్తున్న వారు ఇచ్చోడ మండలంలోని ముక్రా(బీ) పంచాయతీ మాన్కుగూడ గ్రామస్థులు. గ్రామంలో 65 కుటుంబాలు ఉండగా 280 వరకు జనాభా. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఆదిలాబాద్ జిల్లాలోని చాలా గ్రామాల్లో తాగునీటికి ఇలాంటి ఇబ్బందులే ఉండేవి. సమైక్య పాలకులు నిర్లక్ష్యంతో కలుషిత నీరు తాగి ప్రజలు వ్యాధుల బారిన పడేవారు.

# ఇదిగో తాగునీరు

- తాగునీరు ఎక్కడని ఇంద్రవెల్లిలో ప్రశ్నించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఆదిలాబాద్ జిల్లాలో 1,234 గ్రామాలకు.. రోజుకు 6 కోట్ల లీటర్ల చొప్పున నీటి సరఫరా
- కాంగ్రెస్ పాలనలో అష్టకష్టాలు
- కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇంటింటికీ తాగునీటి సరఫరా

## కాంగ్రెస్ నేతలకు కనిపించడం లేదా?

ఆదిలాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు వరంగా మారింది. జిల్లాలో మిషన్ భగీరథ అందుతున్న గ్రామాలు 1,234 ఉన్నాయని అధికారుల నివేదికలు సూచిస్తున్నాయి. కాంగ్రెస్ నాయకులు మాత్రం బీఆర్ఎస్‌ను బద్నాం చేయడానికి పని కట్టుకున్నా లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు తాగునీరు అందించలేదని సీఎం రేవంత్‌రెడ్డి కనీస అవగాహన లేకుండా ఇంద్రవెల్లి సభలో మాట్లాడటంపై జిల్లా ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి వాస్తవాలు గమనించాలని సూచిస్తున్నారు.

### కాంగ్రెస్ నాయకులకు కనిపించవా?

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు వ్యాధులతో విలవిలలాడే వారు. గ్రామాల్లో తీవ్రమైన మంచినీటి సమస్య ఉండేది. కలుషితమైన నీటిని తాగి అతిసారం, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు పడుతూ మరణించే వారు. ఆదిలాబాద్ జిల్లాలో ఆరేండ్లుగా మిషన్ భగీరథ పథకం మారుమూల గ్రామాల ప్రజల దాహార్తిని తీరుస్తున్నది. మిషన్ భగరథ పథకంలో భాగంగా నిజామాబాద్ జిల్లా ఎస్సారెస్పీ నుంచి తాగునీటిని సరఫరా చేయగానికి గ్రిడ్ పైపులైన్ 1990.90 కిలోమీటర్లు, ఇంట్రా పైపులైన్ 1,761 కిలోమీటర్లు వేశారు. జిల్లా వ్యాప్తంగా 1,73, 283 నల్లా కనెక్షన్లు ఇచ్చారు. జిల్లావ్యాప్తంగా 1,234 గ్రామాలకు మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతున్నది. నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి 735 గ్రామాలకు, కుమ్రంభీం ప్రాజెక్టు ద్వారా 491 గ్రామాలకు తాగునీరు అందుతున్నది. రోజుకు 6 కోట్ల లీటర్ల మంచినీటిని అధికారులు ప్రజలు తాగేందుకు సరఫరా చేస్తున్నారు.

### కోట్ల రూపాయలు ఆదా..

ఉమ్మడి రాష్ట్రంలో ఎండాకాలంలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉండేది. ప్రాజెక్టులు, చెరువులు అంతంత మాత్రంగానే ఉండటంతో భూగర్భ జలాలు అండుగంటిపోయేవి. ఏటా 200 నుంచి 250 గ్రామాల ప్రజలు ఈ సమస్యను ఎదుర్కొనేవారు. గిరిజన తండాలు, ఆదివాసీ గూడేలు, మారుమూల పల్లెలకు అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేవారు. ఇందుకోసం కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చేది. 2016లో 256 గ్రామాలకు నీరు సరఫరా చేయగా ఇందుకు 6 కోట్లు, 2017లో మంచినీటి ఎద్దడి నివారణకు రూ.80 లక్షలు, 2018లో 40 గ్రామాల్లో మంచినీటిని అందించడానికి రూ.62 లక్షలు ఖర్చు చేశారు.



ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టింది. దీంతో 25 ఏండ్లుగా ఉన్న మాన్కుగూడ గిరిజనుల మంచినీటి సమస్యకు పరిష్కారం లభించింది. కేసీఆర్ ప్రభుత్వం గ్రామంలో మంచినీటి ట్యాంకు నిర్మించి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని సరఫరా చేస్తున్నది. దీంతో గ్రామంలో ఉన్న 65 ఇండ్లకు ఇంటింటికీ నల్లా నీరు అందుతున్నది. ఐదేండ్లుగా నల్లానీరు వస్తుండటంతో సంతోషంగా ఉన్నారు. గ్రామంలో వ్యాధులు తగ్గుముఖం పట్టాయి.


### ఆదిలాబాద్ జిల్లాలో నీటి ఎద్దడి నివారణ ఇలా..

| సంవత్సరం | గ్రామాలు | నిధులు |
|---|---|---|
| 2016 | 256 | రూ.6 కోట్లు |
| 2017 | 56 | రూ.80 లక్షలు |
| 2018 | 40 | రూ.62 లక్షలు |

మొత్తం మండలాలు: 18
మొత్తం గ్రామాలు : 1234
నీటిసరఫరా : 6 కోట్ల లీటర్లు (రోజుకు)

# దక్షిణాదిపై కేంద్రం శీతకన్ను


**కేంద్ర పన్నులు, సుంకాల్లో రాష్ట్రాల వారీగా నికర పంపిణీ (2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు)**





కేంద్ర పన్నులు, సుంకాల్లో ఉత్తరప్రదేశ్‌కు 18 శాతం(రూ.2,18,816.84 కోట్లు) వాటా అందనున్నది. యూపీ వాటా మొత్తం దక్షిణాది రాష్ట్రాలకు అందే వాటా కంటే 15.8 శాతం అధికం(15.8 శాతం=రూ.1,92,725.7 కోట్లు)

| రాష్ట్రం | వాటా(శాతంలో) | మొత్తం(రూ.కోట్లలో) |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 4.047 | 49,364.61 |
| అరుణాచల్ ప్రదేశ్ | 1.757 | 21,431.59 |
| అస్సాం | 3.128 | 38,154.81 |
| బీహార్ | 10.058 | 122,685.76 |
| ఛత్తీస్‌గఢ్ | 3.407 | 41,557.99 |
| గోవా | 0.386 | 4,708.37 |
| గుజరాత్ | 3.478 | 42,424.05 |
| హర్యానా | 1.093 | 13,332.23 |
| హిమాచల్‌ప్రదేశ్ | 0.830 | 10,124.20 |
| జార్ఖండ్ | 3.307 | 40,338.22 |
| కర్ణాటక | 3.647 | 44,485.49 |
| కేరళ | 1.925 | 23,480.81 |
| మధ్యప్రదేశ్ | 7.850 | 95,752.96 |
| మహారాష్ట్ర | 6.317 | 77,053.69 |
| మణిపూర్ | 0.716 | 8,733.65 |
| మేఘాలయ | 0.767 | 9,355.73 |
| మిజోరాం | 0.500 | 6,098.93 |
| నాగాలాండ్ | 0.569 | 6,940.56 |
| ఒడిషా | 4.528 | 55,231.76 |
| పంజాబ్ | 1.807 | 22,041.48 |
| రాజస్థాన్ | 6.026 | 73,504.11 |
| సిక్కిం | 0.388 | 4,732.76 |
| తమిళ నాడు | 4.079 | 49,754.95 |
| తెలంగాణ | 2.102 | 25,639.84 |
| త్రిపుర | 0.708 | 8,636.05 |
| ఉత్తరప్రదేశ్ | 17.399 | 218,816.84 |
| ఉత్తారఖండ్ | 1.118 | 13,637.15 |
| పశ్చిమ బెంగాల్ | 7.523 | 91,764.26 |


### దక్షిణాది రాష్ట్రాలు




### గరిష్ఠంగా పొందే ఐదు రాష్ట్రాలు




### కనిష్ఠంగా పొందే ఐదు రాష్ట్రాలు




## ఎయిర్‌క్రాఫ్ట్‌కు మంటలు..
# ఆఫీసర్ మృతి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 3: హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో శనివారం స్టేషన్ ఆఫీసర్ హర్‌వీర్ చౌదరి (సీపీఎల్ ర్యాంక్) మధ్యాహ్నం యూ-736 కిరణ్ ఎయిర్‌క్రాఫ్ట్‌కు మరమ్మతు చేస్తుండగా ఒక్కసారిగా దానిసీటుకు మంటలంటుకున్నాయి. ఈ ప్రమాదంలో హర్‌వీర్ చౌదరి తలకు తీవ్రగాయాలై అక్కడే ఆయన మృతిచెందారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు అల్వాల్ సీఐ రాహుల్‌దేవ్ తెలిపారు.

# 9 నుంచి హైదరాబాద్‌లో బుక్ ఫెయిర్

- పదిరోజులపాటు పుస్తక ప్రదర్శన
- కేసీఆర్ ప్రభుత్వహయాంలో వైభవంగా పుస్తక జాతర
- హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు వెల్లడి

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): ఈ నెల 9 నుంచి 19 వరకు హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో 36వ జాతీయ పుస్తక ప్రదర్శన నిర్వహించనున్నట్టు హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ వెల్లడించారు.



సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో హైదరాబాద్ బుక్ ఫెయిర్ నిర్వహణ బృందం శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జూలూరు గౌరీశంకర్ మాట్లాడారు. పది రోజులపాటు జరిగే ఈ పుస్తక జాతరలో 365 స్టాళ్లు ఉంటాయని, తెలుగు సాహిత్యానికి సంబంధించి 184, ఆంగ్ల సాహిత్యానికి 144, పిల్లల పుస్తకాల కోసం 18, ప్రభుత్వం సమాచారంపై 7, మీడియా రంగం పుస్తకాల కోసం 15 స్టాళ్ల చొప్పున ఉంటాయని వివరించారు. ఈసారి బుక్ ఫెయిర్ ప్రాంగణానికి ప్రజాయుద్ధ నౌక గద్దర్, వేదికకు ప్రముఖ కవి రవ్వా శ్రీహరి పేరిట నామకరణం చేసినట్టు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బుక్ ఫెయిర్ నిర్వహణకు అన్నివిధాలా సపోర్ట్ చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ అండతో ప్రతి ఏటా బుక్ ఫెయిర్‌ను ఓ పండుగలా నిర్వహిస్తూ వచ్చామని చెప్పారు. సమావేశంలో కోయ చంద్రమోహన్, శ్రీనివాస్, వాసు, శోభన్‌బాబు, నారాయణరెడ్డి, యాకూబ్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు మరిన్ని వందేభారత్ రైళ్లు

## ప్రణాళికలు రూపొందిస్తున్న కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): తెలుగు రాష్ట్రాలకు త్వరలో మరికొన్ని వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలుస్తున్నది. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం తెలంగాణ నుంచి ప్రతి రోజూ 3 వందే భారత్ రైళ్లు నడిపిస్తున్నారు. సికింద్రాబాద్-విశాఖపట్నం, సికింద్రాబాద్-తిరుపతి, కాచిగూడ-యశ్వంత్‌పూర్ మధ్య నడుస్తున్న ఈ రైళ్లు ప్రయాణికుల అవసరాలను ఏమాత్రం తీర్చలేక పోతున్నాయి. 100% ఆక్యుపెన్సీతో నడుస్తున్న ఈ రైళ్లలో ప్రయాణించాలంటే 4 నెలల ముందే టికెట్లు బుక్ చేసుకోవాల్సి వస్తున్నది. దీంతో సికింద్రాబాద్ లేదా హైదరాబాద్ నుంచి పుణె, నాగ్‌పూర్, విశాఖపట్నం, తిరుపతి, చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాలకు వందే భారత్ రైళ్లను విస్తరించాల్సిన అవసరం ఉన్నదన్న అభిప్రాయాలు గట్టిగా వినిపిస్తున్నాయి. వందే భారత్ రైళ్లకు తెలంగాణలో విపరీతమైన గిరాకీ ఉన్నప్పటికీ కేంద్రం మూడు రైళ్లతోనే సరిపెట్టింది.